రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

బుధవారం | 2-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 632 పేజీలు: 2 వెల : రూ.7

# అధికారులు బాధ్యతతో పనిచేయండి

- కొంతమంది నిర్లక్ష్యం వల్ల పనులు ముందుకు సాగడం లేదు
- సమస్య తెలుసుకుని స్పందించాలి
- వీలైనంత త్వరగా పరిష్కరించండి
- ప్రజలు అవసరాలను గుర్తించి నివేదికలు తయారు చేయండి
- నిధులను సక్రమంగా వినియోగించే బాధ్యత మీదే
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష



**కందుకూరు, ఏప్రిల్1 (జాతీయ వార్త):** కందుకూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా కేటాయించిన నిధులు, పెండింగ్ పనులు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, అధికారుల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్షించారు.

## వైద్యఆరోగ్య శాఖ..

ప్రభుత్వ ఆసుపత్రులలో కొన్నిచోట్ల రోగులకు కనీస వసతులు లేవు. తాగునీరు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఖర్చు చేయకుండా అలాగే బ్యాంకుల్లో ఉంచుకుంటే ఉపయోగం ఏముంది? ఒక్కోచోట కాలం చెందిన మందులను తగలబెడుతున్నారు. గడువు తీరక ముందే, వాటిని ఉపయోగించుకోవాలన్న కనీస ఆలోచన చేయకపోతే ఎలా? ఆరోగ్యశాఖ అధికారుల తీరు ఇకనైనా మారాలి.. అని ఎమ్మెల్యే అన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ..

ఉలవపాడు, గుడ్లూరు లాంటి పంచాయతీల్లో పారిశుద్ధ్యం దారుణంగా ఉందనీ. రోడ్ల వెంబడే గుట్టలుగుట్టలుగా చెత్త కనిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా అధికారుల్లో మార్పు లేదు. చివరికి మెమోలు ఇచ్చినా లైట్ తీసుకుంటున్నారు. ఇలా అయితే ఎలా? నిధులు అందుబాటులో ఉన్నప్పుడు ఖర్చు చేయటానికి మీకేం ఇబ్బంది? చివరిసారిగా అవకాశం ఇస్తున్నాను. ఇకనైనా సక్రమంగా పనిచేయకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.
ప్రజల బాధలు మీకెందుకు కనిపించవు? గ్రామాల మధ్య, పొలాలకు వెళ్లే రోడ్లు చిల్లచెట్లతో మూసుకుపోయి ఉన్నాయి. స్మశానాల్లో పరిస్థితి మరీ ఇబ్బందికరం. ఈ మధ్యకాలంలో నేను చెప్పకుండా, ఒక్కచోటైనా జంగిల్ క్లియరెన్స్ చేయించారా? ప్రజల బాధలు మీకెందుకు కనిపించవు? పదేపదే చెబుతున్నా.. కొందరు నిర్లక్ష్యంగానే ఉన్నారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలు ఇలాంటి సమస్యలపై అడుగుతున్నారు. ఇప్పటికైనా మత్తువదిలి పనులు మొదలు పెట్టాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.

## విద్యాశాఖ..

పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలపై ఇప్పటినుంచే దృష్టి పెట్టాలి. పాఠశాలలు తెరిచే జూన్ 12 లోగా పనులు పూర్తి చేయండి. పాఠశాలలు, హాస్టల్స్ లో మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి ఒక్క చిన్న ఫిర్యాదు కూడా రాకూడదని ఎమ్మెల్యే సూచించారు.

## దేవాదాయశాఖ..

అధికారుల వ్యవహార శైలి.. కోపం తెప్పిస్తోంది. కొత్త ఆలయాల నిర్మాణానికి సంబంధించి, ఆయా గ్రామాల ప్రజలు సీజీఎఫ్ రూపంలో ఇచ్చిన 35 లక్షల రూపాయలు ఏడాది నుంచి బ్యాంకుల్లోనే ఉన్నాయి. కానీ అధికారులు సకాలంలో ప్రతిపాదనలు పంపకపోవడం వల్ల... 4 కోట్ల రూపాయల నిధులు రాలేదు. ఆ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే అన్నారు.

## రెవెన్యూ శాఖపై..

రెవెన్యూ శాఖపై ఫిర్యాదు అందని రోజు లేదు. ప్రతి మండలంలో ఇలాగే ఉంది. నియోజవర్గ స్థాయిలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. తమ దగ్గరకు వచ్చిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే స్పందించాలి. వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం చూపాలి. రైతుల్లో ఆగ్రహం పెరగకముందే రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి.

ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటిపై తక్షణం నివేదికలు తయారు చేయండి. పెండింగ్ సమస్యలను గుర్తించి త్వరగా పరిష్కరించండి. నిధులను సక్రమంగా వినియోగించండి. ఇకనుంచి ప్రతి నెలా శాఖల వారిగా సమీక్ష నిర్వహిస్తాను. నియోజకవర్గ ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత నాపై ఉంది. పదేపదే వారిని ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవద్దు. మీరు సక్రమంగా పనిచేసి, వాస్తవ పరిస్థితులపై నాకు నివేదికలు తయారు చేసి ఇస్తే... ఉన్నతాధికారులు, మంత్రులతో మాట్లాడి అవసరమైన నిధులు సాధిస్తాను. ఇంకా పెద్ద సమస్యలైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను. అధికారులందరూ బాధ్యతతో, సమన్వయంతో పనిచేసి కందుకూరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు సహకరించాలి అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.





# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కందుకూరు, ఏప్రిల్1 (జాతీయ వార్త): పట్టణంలోని 9వ వార్డు ప్రకాశం కాలనీ, రెవెన్యూ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు బుధవారం భూమి పూజ చేశారు. 22.5 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మూడు సిమెంట్ రోడ్లను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు కందుకూరు వచ్చినప్పుడు... పట్టణ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు చేస్తానని ప్రకటించడం, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నిధులు విడుదల చేస్తుండడంతో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ 20 నెలల కాలంలో మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా సరికొత్త హంగులతో డివైడర్, సెంట్రల్ లైటింగ్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పట్టణప్రధాన కార్యదర్శి షేక్ సలాం, స్థానిక నాయకులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, వార్డు అధ్యక్షులు పర్సు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చదలవాడ ఇమ్మానియేలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, వడ్డెళ్ళ రవిచంద్ర, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీను, చుండూరి శ్రీను, జియావుద్దీన్, కోట కిషోర్, మురారిశెట్టి సుధీర్, రాయపాటి శ్రీను, అన్ని వార్డుల అధ్యక్షులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం



### ఉలవపాడులో చోరీ

**ఉలవపాడు, ఏప్రిల్ 1 (జాతీయ వార్త):** మండల కేంద్రమైన ఉలవపాడులోని రిజర్వ్ కాలనీ రెండో లైన్లోని ఓ ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు రాగా ఎస్సై సుబ్బారావు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఉద్యోగం నిమిత్తం సికింద్రాబాద్ లో నివాసం ఉండే వ్యక్తి 45 రోజుల క్రితం ఉలవపాడు లోని ఇంటికి వచ్చి తిరిగి డ్యూటీ కి వెళ్ళారు. గతనెల 31న ఆ ఇంట్లో కింది పోర్షన్ లో అద్దెకి ఉండే వాళ్ళు పై ఇంటిలో దొంగతనం జరిగినట్లు గుర్తించి సమాచారం ఇవ్వడంతో ఆ వ్యక్తి సికింద్రాబాద్ నుంచి వచ్చి చూసుకోగా బీరువా పగలగొట్టి ఉంది. బీరువాలో వుండాల్సిన 8 సవర్ల నగలు చోరికి గురయ్యాయి. క్లూస్ టీమ్ వచ్చి సాక్ష్యాలు సేకరించారు. కందుకూరు డీఎస్పీ, సీఐలు చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బెట్టింగులు ఆడితే చర్యలు

**లింగసముద్రం ఏప్రిల్ 1 (జాతీయ వార్త):**




ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్‌లు ఆడితే చర్యలు తీసుకుంటామని లింగ సముద్రం ఎస్సై రాంబాబు హెచ్చ రించారు. బెట్టింగ్‌ల వల్ల పలువురు మోసపోవడంతో పాటు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. మండలంలో ఎవరూ బెట్టింగ్‌లకు పాల్పడవద్దని, ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

### బెట్టింగులు ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

**జరుగుమల్లి ఏప్రిల్1(జాతీయ వార్త):**బెట్టింగులు ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని జరుగుమల్లి ఎస్ఐ బి. మహేంద్ర అన్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధమని ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్ లపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బెట్టింగ్ కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే స్టేషన్ కి ఫిర్యాదు చేయాలని కోరారు

### పంచాయతీరాజ్ ఏఈకి సన్మానం

**జరుగుమల్లి ఏప్రిల్ 1(జాతీయ వార్త):** మండల పంచాయతీరాజ్ ఎఈ శేషగిరి గతనెల 31వ తేదీన పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బుధవారం పంచాయతీరాజ్ కార్యాలయంలో డెమొక్రటిక్ అసోసియేషన్ ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్. 69/21 స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్.. శేషగిరిరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా షరీఫ్ మాట్లాడుతూ సుమారు 18 నెలలు కాలంలో పంచాయతీరాజ్ ఏఈగా శేషగిరి మండలంలో ఎనలేనిసేవలు అందించారన్నారు. పదవీ విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పుట్టిన రోజు వేడుకలు

**కందుకూరు, ఏప్రిల్ 1 (జాతీయ వార్త):**కందుకూరు పట్టణంలోని కోటారెడ్డి నగర్ వద్ద ఉన్న ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి పుట్టినరోజు వేడుకలను యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరిది ఉత్సాహపరితంగా చేసేందుకు ప్రతి చిన్న కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన అన్నారు. జమ్మలమడుగు రవి పుట్టినరోజు సందర్భంగా పెయింట్ వర్కర్స్ కు ఎన్ని పనులు ఉన్నా అందరూ కలిసి సమిష్టిగా ఈ కార్యక్రమం చేపటం ఆనందంగా ఉందన్నారు. పెయింట్ వర్కర్స్ కబ్ ఏ చిన్న సమస్య వచ్చినా జమ్మలమడుగు రవి ముందుండి యూనియన్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రం శెట్టి ఆనంద మోహన్, ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కంకణాల చిన్న బ్రహ్మయ్య, కోశాధికారి నాగరాజు, యూనియన్ వ్యవస్థాపకులు బిట్రా శీను, నాయకులు మద్దాల రాముడు, లెనిన్, నరేష్, శివ, పవన్, మధు, ప్రకాష్, జయ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమం, అభివృద్ధే..
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి
- సామాజిక పింఛన్లు పంపిణీ
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**ఒంగోలు/జరుగుమల్లి, ఏప్రిల్ 1 (జాతీయ వార్త):** పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం కొండపి నియోజక వర్గం, జరుగుమల్లి మండలంలోని చిర్రికూరపాడు గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలసి ఫించన్ నగదును మంత్రి పంపిణీ చేశారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో 48 లక్షలతో నిర్మించిన మంచి నీటి ట్యాంక్‌ను, కుళాయిల ద్వారా మంచి నీటి సరఫరాను ప్రారంభించారు. డోర్ టు డోర్ గార్బేజి కలెక్షన్, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడం స్వచ్ఛత నిర్వహణపై సూచనలిచ్చారు. సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సైడు కాలువలు, సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. 1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రెండు వేల రూపాయల పెన్షన్ ను 3 వేల రూపాయలకు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జల సంరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. జల సంరక్షణలో భాగంగా జిల్లా యంత్రాంగం డిసెంబర్ మాసంలో జిల్లాలోని అన్ని నీటి వనరులను శుభ్రం చేయడం జరిగిందన్నారు. అలాగే, నీటి సంరక్షణకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, జిల్లాలోని నీటిసమస్యల పరిష్కారం కోసం ఈ జల సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. డిసెంబర్ నెలలో జిల్లాలోని 1,859 నీటి వనరులను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఆ కార్యక్రమం విజయవంతం కావడంతో ఆ స్ఫూర్తితో ఈ జల సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎటువంటి నీటి సమస్యలు వచ్చినా తక్షణం స్పందించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, అందులో భాగంగా ఈరోజు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ ఒక్క గ్రామంలోనే 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రతి కుటుంబానికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో అత్యధికంగా పెన్షన్స్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని , ఇది ప్రజల ప్రభుత్వమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎస్‌డిసి కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్ డిఎ పిడి నారాయణ, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయండి




- సీఐటీయూ నాయకులు
- నల్లరిబ్బన్లతో అంగన్వాడీల నిరసన

**ఉలవపాడు, ఏప్రిల్1 (జాతీయ వార్త):** కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని ఉలవపాడు 3వ సచివాలయం వద్ద, కరేడు 3వ సచివాలయం వద్ద, చాకిచెర్ల సచివాలయం వద్ద, ఆత్మకూరు అంగన్వాడి కేంద్రం వద్ద అంగన్వాడీలు, సిఐటియు కార్యకర్తలు నల్లరిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది కార్మికులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేశారని గుర్తు చేశారు. అయినా ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగలేదన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి, కేంద్రప్రభుత్వం పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. ఉలవపాడు, ఆత్మకూరు, చాకిచెర్ల, కరేడు గ్రామాలలో జరిగిన నిరసన కార్యక్రమాలలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సాదు చెన్న కేశవులు, సీఐటీయూ ఉలవపాడు సిఐటియు మండల కో కన్వీనర్ సిహెచ్ ఇందిరావతి. సీఐటీయూ ఉలవపాడు మండల సహాయ కార్యదర్శి ఎస్.గీత, అంగన్వాడీలు డి. వెంకటరమణమ్మ, వై కోటేశ్వరమ్మ, కే తిరుపతమ్మ, జే ప్రవీణ, ఎస్.కె సుల్తాన్ బీ, మార్తమ్మ, సురేఖ, సృజన, పోలుబోయిన పద్మ, మాధవి, మౌనిక, ఎన్. సుశీల, కే. కుమారి, పి. పోలమ్మ, అంగన్వాడి హెల్పర్ వి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

### గుడ్లూరులో నల్లజెండాలతో నిరసన

**గుడ్లూరు,ఏప్రిల్ 1 (జాతీయ వార్త):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన, నాలుగు లేబర్ కోడ్ లను, అమలు చేయడం మానుకోవాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. కార్మిక హక్కులను కాలరాసి, 4 లేబర్ కోడ్ లు విధించడం వలన, ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడిందని ఆయన ఎద్దేవాచేశారు. వెంటనే అమలు చేయడం విరమించుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా, కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డేని, లింగసముద్రం గుడ్లూరు మండలాల్లో, నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల చీరలు కట్టి అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారని, ఆయన తెలిపారు. అన్ని సెంటర్లలో బ్లాక్ డే పాటించారని అన్నారు. ఈ



కార్యక్రమంలో, సిఐటియు, అంగన్వాడి నాయకులు శారద, మరియా, అన్నపూర్ణ, ఎస్తేరమ్మ రాధా, సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య, ఎం వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు గుత్తి మల్లికార్జున, రైతు నాయకులు గ్రామాల శ్రీనివాస్ రెడ్డి, పిల్లి అంజిరెడ్డి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

### బ్లాక్ డే నిర్వహించిన లింగసముద్రం అంగన్వాడీలు

**లింగసముద్రం, ఏప్రిల్ 1 (జాతీయ వార్త):**కేంద్ర ప్రభుత్వం అమలకు పూనుకున్న నాలుగు లేబర్ కోడ్లను విరమించుకోవాలని, సిఐటియు ఇచ్చిన పిలుపుమేరకు, లింగసముద్రం సెంటర్ 2 లో షేక్ ఫారిమ ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాలుగవ లేబర్ కోడ్ అమలు అయితే, మా ఉద్యోగాలకి ప్రమాదం ఏర్పడుతుందని, హక్కులు కాలరాయపడతాయని, వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పరు ఆదిలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు, ఎస్.కె మక్బూల్ జాన్, బోడ వరమ్మ, మున్ని, షేక్ బీన్ జాన్, డి కళ్యాణి, కామేపల్లి జోష్ణ, ప్రీతి, నాగమణి, జహరాభి, ఎం యమునా, ఎండి గుఫ్రానా, తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546